

19వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 19 నవంబర్ 2025 పేజీలు 8


# స్టేషన్‌కు -ఎస్సైల-గండం

**-ఇసుక, భూ దందాలలో జోక్యం -ఎస్సైలు ఏసీబి,అటాచ్‌ల పరంపర -ఇంకానైనా తీరు మరేనా?**




తిరుమలగిరి మేజర్ న్యూస్ :- తిరుమలగిరి పోలీస్ స్టేషన్ కు ఎస్సైల గండం ఉన్నట్లు ఇటీవలే ఆటాచ్మెంట్ అయిన సంఘటనలు అందుకు ఉదాహరణలుగా కనబడుతున్నాయి.తిరుమలగిరి పోలీస్ స్టేషన్ అవినీతి మాయం అయ్యిందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టేషన్ కు వచ్చిన ఎస్సైలు ఒక్కరిద్దరూ మినహా మిగతా వారు కాసులకు కక్కుర్తి పడి స్టేషన్ లోనే సెటిల్మెంట్ దందాలు చేయడం మొదలుపెట్టారు. దాంతో పోలీస్ స్టేషన్ లోనే సెటిల్మెంట్ దారులు యాదేచ్చగా కుర్చీ వేసుకొని కూర్చుంటున్నారు. స్టేషన్ ఏ కేసు వచ్చిన మొదట గా సెటిల్మెంట్ దారుడిని పరిచయం చేసి నెమ్మదిగా దందాకు దారులు వేస్తారు. సెటిల్మెంట్ దారుడు స్టేషన్ లో పని పూర్తిచేస్తాడు. ఇలా ఇసుక, భూ దందాలు, బియ్యం అక్రమ రవాణా, లాంటి సెటిల్మెంట్ దందాలు ఎస్సై ల మెడకు చుట్టుకున్నాయి.దాంతో 2015లో ఎస్సై సస్పెండ్, 2021, 2024 లో ఎస్సైలు అటాచ్ కావడం, 2024 లో ఎస్సై ఏకంగా ఏసీబి కి చిక్కడం, 2025 లో కొన్ని రోజుల క్రితం ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు అటాచ్ కావడంతో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎస్సైలకు దినదిన గండం.. అటాచ్ లకే పరంపరం కొనసాగుతున్నాయి అంటూ పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు తిరుమలగిరి పోలీస్ స్టేషన్ తీరు మార్పు దిశగా చర్యలు తీసుకుంటారని స్థానికులు కోరుకుంటున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే పాఠశాలల

# భవనాలు నిర్మాణంలో శ్రద్ధ చూపాలి

**కేజీబీవీ ఆదర్శ గురుకుల పాఠశాలలో ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



చౌటుప్పల్, మేజర్ న్యూస్: సొంతింటి నిర్మాణంలో ఎంత శ్రద్ధ వహిస్తామో, విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాల భవనాలు నిర్మాణంలో అంతే శ్రద్ధ చూపాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యాలయంలో చౌటుప్పల్ నారాయణపురం మండలాల్లోని కేజీబీవీ ఆదర్శ గురుకుల పాఠశాలల మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి తరగతి గదిలో ఏకాగ్రతతో చదవాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు దోహపడతాయని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని మర్రిగూడ మండల కేంద్రంలోని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీ బాలికల పాఠశాలల్లో 1.50 కోట్ల సొంత నిధులు వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 18 గురుకుల పాఠశాలల్లో కూడామెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ముందుకు వెళ్తామన్నారు. ఈ నేపథ్యంలో నారాయణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ ఇబ్బంది దిగాలకు సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ నిధులతో పాటు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాత్రి వేళల్లో వసతి గృహాల్లోఉంటున్న విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మండలంలోని తూప్రాన్ పేట, గురుకుల పాఠశాలలకు విద్యుత్ సమస్య తలెత్తకుండా ప్రతి పాఠశాలకు 100కేవి ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయాలని స్థానిక డిఈ తో ఫోన్ సంభాషణలో ఆదేశించారు.

సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి గురువారావు, డి ఈ శివకుమార్, కాంట్రాక్టర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-అభివృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తే లేదు -కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి**

**-నియోజకవర్గంలో 80 లక్షలతో నిర్మించిన2పల్లె దావకానాలు,2 పంచాయతీ భవనాలు ప్రారంభం**

**- పల్లెల్లో అమ్మకు అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు**



కోదాడ (మేజర్ న్యూస్)

కోదాడ నియోజకవర్గంలో మోతే మునగాల నడిగూడెం అనంతగిరి మండలాలలో నీ పలు గ్రామాలలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఏ పల్లెకు వెళ్లిన అమ్మ ఎమ్మెల్యే పద్మమ్మకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మిగతా 3లో

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదగిరిగుట్ట మేజర్ న్యూస్ : పేద ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.

మంగళవారం రోజు యాదగిరి గుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లోని అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి ఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది రెగ్యులర్ గా వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సమయ పాలన పాటించి వచ్చే పేషెంట్లకు సమయానికి వైద్యం అందించాలన్నారు. ఓపి రిజిస్టర్ ని చెక్ చేశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారని ఆసుపత్రి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన పేషంట్ లతో కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు,వైద్య సిబ్బంది సరిగ్గా వైద్యం చేస్తున్నారా అని ఆరా తీశారు. వైద్యులు, వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలుఅందించాలన్నారు.

ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సాదా బైనామ భూభారతి ఫైల్స్‌ని పరిశీలించిన ఆర్డిఓ

పెన్ పహాడ్, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని తహాసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సూర్యాపేట డివిజనల్ ఆఫీసర్ వేణు మాధవరావు అకస్మికంగా తనిఖీ చేసి సాదా బైనామా భూభారతి ఫైల్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదా బైనామా భూభారతి ఫైల్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. భూభారతి, సాదా బైనామా పెండింగ్ లో ఉన్న ఫైల్స్ ను త్వరగతిన పరిశీలన పూర్తి చేసి రెవిన్యూ డివిజనల్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. పలు రకాల పనులపై తాసిల్దార్ కార్యాలయానికి వస్తున్న ప్రజల, ప్రజల సమస్యలను త్వరగా తిను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్, ఆర్ ఐ రంజిత్ రెడ్డి, అజీజా మున్నిస్ బేగం, సీనియర్ అసిస్టెంట్ రాధ, గ్రామ పాలన అధికారులు యాదగిరి, గురు స్వామి, మధు, దయాకర్, పిచ్చమ్మ, చంద్రకళ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకంపై అవగాహన సదస్సు



కోదాడ (మేజర్ న్యూస్) సూర్యాపేట జిల్లాలో పరిశ్రమల శాఖ, తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎం.ఎస్ ఎం ఈ
పనితీరును పెంచడం మరియు వేగవంతం చేయడం కార్యక్రమం క్రింద ప్రధాన మంత్రి ముద్ర యోజన కోదాడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఒక్కరోజు సదస్సును నిర్వహించారు.

సదస్సు లో లోజిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సీతారాం నాయక్,సూర్యాపేట జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట నాగ ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ, యువతీ యువకులు కొత్తగా సూక్ష్మ, చిన్న కుటీర పరిశ్రమలు స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకోవాలని సూచించారు. పరిశ్రమల శాఖ ద్వారా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట నాగ ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ముద్ర యోజన పథకంలో శిశు, కిశోర్, తరుణ్ అనే మూడు వర్గాల రుణాల ద్వారా కొత్త పరిశ్రమలు, వ్యాపారాలు ప్రారంభించేవారికి బ్యాంకులు అందించే లోన్లలో ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించడంలో లీడ్ బ్యాంక్ సమన్వయాన్ని వహిస్తుందని వివరించారు.మున్సిపల్ కమిషనర్ రామదేవిలబ్ధిదారులు బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లిస్తే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని, మంచి రుణ చరిత్ర ఉంటే బ్యాంకులు మరిన్ని రుణాలు మంజూరు చేయడానికి ముందుకు వస్తాయని సూచించారు.రిసోర్స్ పర్సన్ శ్రీమతి తేజస్విని మాట్లాడుతూ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ఏర్పాటు చేసేందుకు బ్యాంకులు అందించే లోన్ల గురించి,
లోన్ వివరాలు అప్లికేషన్ ప్రాసెస్‌బిజినెస్ ప్లానింగ్‌మార్కెటింగ్, స్ట్రాటజీలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ వంటి సబ్సిడీ పథకాలు, అలాగే కొత్త బిజినెస్‌లు ప్రారంభించేందుకు స్టార్టప్‌లకు టీ హబ్, డబ్ల్యూ ఈ హబ్, ఎంఐఎం ఎస్ఎంఈ వంటి సంస్థలు అందిస్తున్న సహకారం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఈ డి సి మేనేజర్ నరేష్‌అసిస్టెంట్ మేనేజర్లు రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

***మొదటిపేజీ తరువాయి...*** 80 లక్షలతో నిర్మించిన రెండు పల్లె దవాఖానాలు రెండు గ్రామపంచాయతీ భవనాలను పద్మావతమ్మ ప్రారంభించారు. అనంతగిరి మండలంవాయిల సింగారం లో ఎన్ హెచ్ ఎం నిధులు 20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనం,

నడిగూడెం మండల కేంద్రం లో ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధులు 20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని, మునగాల మండలం కృష్ణానగర్ లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని,

మునగాల మండలం, తాడువాయి లో ఎన్ హెచ్ ఎం నిధులు 20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో మాట్లాడుతూ పల్లెల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించి తీరుతామన్నారు. అనంతరం మోతే అనంతగిరి మండలాలలో పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.అదేవిధంగా పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, ఆర్డీవో సూర్యనారాయణ, అనంతగిరి మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, ఈదుల కృష్ణయ్య, గద్దె రఘు,అన్ని మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పబ్లిక్ రోడ్డు అక్రమణదారుల పై చర్యలు తీసుకోవాలని దీక్ష

## పబ్లిక్ రోడ్డును పునరుద్ధరించి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలి - స్థానిక ప్రజలు డిమాండ్

## మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ హామీతో దీక్ష విరమణ



నేరేడుచర్ల,మేజర్ న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ముందు ఉన్న 50 ఫీట్ల రోడ్డును హై స్కూల్ శివాజీ నగర్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతూ ఆ ప్రాంత ప్రజలు కంకర తోలుతు పనులు చేస్తున్న టిప్పర్ బండ్లను మంగళవారం అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు ఇంజమూరి శ్రీను, రాపోలు నవీన్, భీమా నాయక్, కొనతం నాగిరెడ్డి, వాస పల్లయ్య, గోపగాని మారయ్య గౌడ్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి విద్యానగర్ హై స్కూల్ నుండి శ్రీ సరస్వతి విద్యా మందిర్ ముందు సాంప్రదాయంగా నడుస్తున్న 50 ఫీట్ల బర్రోని డొంక ఉన్నదని కానీ అక్కడే మున్సిపల్ రోడ్డుకి వెళ్లే దారి ఉండటంతో ఆ ప్రాంతం వాడుకలో లేకపోవడంతో యారవ శ్రీను, రెడపంగ ఉదయ్, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. వారికి సహకరించిన మున్సిపల్ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆక్రమించిన పబ్లిక్ రోడ్డుని తిరిగి పునరుద్ధరించి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎస్టీ హాస్టల్,బీసీ హాస్టల్ తో పాటు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ రోడ్డు భవిష్యత్ అవసరాలకు, పురపాలక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అటువంటి రోడ్డును ఆక్రమిస్తే ఊరుకోమని మండిపడ్డారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ అక్కడికి చేరుకొని 50 ఫీట్లు తీయటం ఇబ్బందిగా ఉంటుందని, 33 ఫీట్ల రోడ్డును తీస్తానని హామీ ఇస్తూ వెంటనే ట్రాక్టర్ డోజర్ తో అక్కడున్న మట్టిని లెవెల్ చేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా బచ్చులకూరి ప్రకాష్ మాట్లాడుతూ యారవ శ్రీను,రడపంగ ఉదయ్ పేరున ఉన్న ఆ భూమి వివాదం కోర్టులో ఉన్నందున 50 ఫీట్ల రోడ్డు తీయడం సాధ్య పడదన్నారు. 33 ఫీట్ల రోడ్డు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ దీక్ష కార్యక్రమంలో నూకల సందీప్ రెడ్డి, పాల్వాయి పృథ్వి, ఇంజమూరి రాములు, సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, ఇంజమూరి శ్రీను, హుస్సేన్,వేమిరెడ్డి శంకర్ రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు,తాటికొండ శ్రీనివాస్ రెడ్డి,వాసు,అనిల్, శ్రీనివాస్ గౌడ్, చామకూరి చిన్న వీరయ్య,గెల్లి శ్రీనివాస్,జ్యోతి గ్రాఫిక్స్ జోష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి మృతికి సీఐటీయూ జిల్లా కమిటి సంతాపం



భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ :సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు,చౌటుప్పల్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ , మాజీ ఎంపీటీసీ చింతల భూపాల్ రెడ్డి అనారోగ్యంతో మంగళవారం మరణించారు ప్రజా ఉద్యమాలకు, సిపిఎం పార్టీకి తీరని లోటని సిఐటియు జిల్లా. అధ్యక్ష,కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం లు ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు.భూపాల్ రెడ్డి ఆర్టీసీ డ్రైవర్ గా సిఐటియు ఉమ్మడి జిల్లా నాయకుడిగా, రైతుసంఘం నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా పనిచేసిన నాయకుడని అన్నారు
చౌటుప్పల్ ప్రాంతంలో ఉద్యమ నిర్మాణంలో భూస్వాముల దాడులను,దౌర్జన్యాలను తిప్పికొట్టిన దిశాలి అని గుర్తు చేశారు.కార్మికుడిగా పనిచేస్తూనే ప్రజా సమస్యలపై ప్రజలను సంఘటితం చేస్తూ రాజీలేని పోరాటాలు చేసిన వ్యక్తి అని నిర్బంధాన్ని సైతం ఎదుర్కొన్న చరిత్ర భూపాల్ రెడ్డి దని గుర్తుచేశారు.భూపాల్ రెడ్డి మరణం సిపిఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు, చౌటుప్పల్ ప్రాంత అభివృద్ధికి తీరని లోటు అని అన్నారు.భూపాల్ రెడ్డి అంత్యక్రియలు నవంబర్ 19 న ఉదయం 10 గంటలకు చౌటుప్పల్ లో జరుగుతాయని కార్మికులు ,ప్రజలు అంతిమ యాత్రలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ప్లాస్టిక్ తో పశువుల భవిష్యత్ కు పెనుముప్పు - పశుపోషకుల సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య




కోదాడ (మేజర్ న్యూస్)కోదాడ పట్టణం ప్రాంతీయ పశు వైద్యశాలలో “ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదంలో జంతుజాలం” అను విషయం పై పశుపోషకులకు మంగళవారం అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి.పెంటయ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా.పశుపోషకులనుద్దేశించి మాట్లాడుతూ గతంలో కాలానుగుణంగా వచ్చే సాంప్రదాయ రోగాలతో ఉన్న పశువులు చికిత్స నిమిత్తం , మరియు కృత్రిమ గర్భధారణ నిమిత్తం పశువైద్యశాలకు వచ్చేవి అని, ఈ మధ్య కాలంలో కోడి, గొర్రె,బర్రె,ఆవు అనే తేడాలేకుండా పొట్టలో ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోయి పొట్టలు ఉబ్బి తిన్నది అరగక ప్రాణాపాయ స్థితిలో పశు వైద్యశాలకు వస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. నోరు లేని ప్రాణులు కాబట్టి ఏం జరిగిందో తెలియక తాము ఏం తిన్నాయో కూడా గుర్తులేక ఎవరికీ చెప్పలేక ఆపసోపాలు పడుతూ బాధను భరిస్తున్నాయి అన్నారు. తీరా వాటి పొట్టలు తెరిస్తే కిలోల నుండి కింటాల వరకు వాడి పడేసిన ప్లాస్టిక్ కవర్లు బైటకు వస్తున్నాయి. రెండు మాసాల వ్యవధిలోనే పలు కేసులు రావడంతో పశువుల పెంపకంలో ఏమాత్రం అశ్రద్ధ చేసినా జంతుజాలంతో పాటు ప్రజారోగ్యం సైతం ప్రమాదం భారిన పడుతుందని పశుపోషకులకు ఈరోజు ప్లాస్టిక్ తో జంతు ప్రాణాలకు ప్రమాదం పై ఈ అవగాహనా సదస్సు లో వివరించారు.సదస్సులో పశుపోషకులు మల్లు భిక్షంరెడ్డి , సోమగాని అశోక్,షేక్ సాదిక్

# ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



పెన్ పహాడ్, మేజర్ న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ వేణు మాధవరావు పెన్ పహాడ్ మండల తాసిల్దార్ ధారావతు లాలునాయక్ తో కలిసి మండల కేంద్రం లోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కాంటాలలో, ధాన్యం ఎగుమతులలో, రైతులను ఇబ్బంది పెట్టకుండా వేగవంతం పెంచాలని నిర్వాహకులకు సూచించారు. కాంటాలలో ఎటువంటి తేడాలు చేసిన, రికార్డులు సక్రమంగా లేకపోయినా, ఎటువంటి అక్రమాల పాటుపడిన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ - పోస్టులో ప్రతిభ చాటిన తుర్కపల్లి గిరిజన బిడ్డ దిరావత్ మమత



తుర్కపల్లి మేజర్ న్యూస్ : ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన %వీనూ=దీ% మెడికల్ బోర్డు రిలీజ్ చేసిన మెడికల్ డిపార్ట్మెంట్లో గ్రేడ్ 2 పోస్టులను ఫలితాలను విడుదల చేయడం జరిగినది దానిలో భాగంగానే తుర్కపల్లి మండలం సంగ్యతండాకు చెందిన సర్వన్ నాయక్ కూతురు ధీరావత్ మమత ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం జరిగింది, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం నుండి పుట్టి స్థానిక పడాల స్కూల్లో విద్యాబాసం పూర్తి చేసి చదువు మీద ప్రేమతో పెళ్లి చేసుకున్నప్పటికీ చదవు ని నెగ్లెట్ చేయకుండా తన విద్యను కొనసాగించింది, ఎంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ నిధుల గోల్ మాల్ కేసులో రిమాండ్ ఖైదీ రాజేష్ అనారోగ్యం తో మృతి



కోదాడ (మేజర్ న్యూస్) సంచలనం కలిగించిన కోదాడ నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల కుంభకోణంలో రాజేష్ ఖాతా లోకి నగదు బదిలీ అయ్యాయని ఆరోపణతో హుజూర్నగర్ సబ్ జైల్లో నిందితుడుగా ఉన్న కర్ల రాజేష్ జైల్లో అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్ చికిత్సకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కాగా కర్ల రాజేష్ మృతికి చిలుకూరు పోలీసు లే కారణమంటూ మంగళవారం కోదాడలోని డిఎస్పీ కార్యాలయం ముందు మృతుడి బంధువులు ఆందోళన చేశారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల కేసులో విచారణకు రావాలని ఈనెల నాలుగో తారీఖున చిలుకూరు పోలీసులు తీసుకెళ్లారని స్టేషన్లో కేసు విషయంలో రాజేష్ ను చిత్ర హింసలకు గురి చేశారని, అప్పుడే అనారోగ్యానికి గురయ్యాడని, అది గమనించే పోలీసులు కనీసం చికిత్స చేయించకుండా రిమాండ్ కు తరలించారని, అందువల్లనే జైల్లో మరింత అనారోగ్యానికి గురి కావడంతో చనిపోయాడని దీనికి కారణం చిలుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులేనని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఎస్పి కార్యాలయం రహదారిపై రాస్తారోకో చేస్తున్నడంతో టాపిక్ జామ్ అయింది విషయం తెలుసుకున్న డి.ఎస్.పి అక్కడ చేరుకొని బంధువుల ప్రతినిధులతో చర్చలు జరిపి అవసరమైతే మెజిస్ట్రేట్ న్యాయవిచారణ కు విజ్ఞప్తి చేస్తామని, విచారణ లో పోలీసుల తప్పు ఉంటే చర్యలు తప్పకుండా తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## వందేళ్ల విప్లవ చరిత్ర సిపిఐ పార్టీది

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు




హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:దేశంలో ఎన్నో మార్పులకు కారణమైన వందేళ్ళ విప్లవ చరిత్ర సిపిఐ పార్టీది అని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. మంగళవారం సిపిఐ పట్టణ సమితి సమావేశం జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యల్లావుల రాములు మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలలో భాగంగా రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 15న గద్వాలలో ప్రారంభమైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ ఆధ్వర్యంలోని ప్రచార జాతా నవంబర్ 20న తిప్పర్తి నుండి హుజూర్ నగర్ కు చేరుకుంటుందన్నారు.డిసెంబర్ 26న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపులో భాగంగా ఖమ్మం పట్టణంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమానత్వం,లౌకికతత్వం, ప్రజాస్వామ్యం కాపాడుకుంటూ అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం సిపిఐ నిరంతరం చేసిన పోరాటాల చరిత్రను ప్రజల ఎదుట ఉంచేందుకే బహిరంగసభ నిర్వహిస్తున్నా మన్నారు.కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ గౌడ్, మామిడి వెంకయ్య, జక్కుల రమేష్,జడ వెంకన్న,సుందరి పద్మ,యల్లావుల సురేందర్ పాల్గొన్నారు.

### బీసీ స్కూల్ని సందర్శించి పరిశీలించిన సైనిక్ స్కూల్ ప్రతినిధుల బృందం



నాగార్జునసాగర్ మేజర్ న్యూస్ :ఎం జె పి బీసీ గురుకుల పాఠశాల నాగార్జునసాగర్ ను మంగళవారం నాడు సైనిక్ స్కూల్ కు సంబంధించిన ప్రతినిధుల బృందం సందర్శించి పరిశీలించింది. ఎం జె పి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సొంత భవనాలు కలిగి ఉన్న 21 పాఠశాలలను సైనిక పాఠశాలలుగా మార్చాలన్న ఆలోచనతో గురుకుల విద్యాలయ సంస్థ సెక్రటరీ సైదులు ఐ ఎఫ్ ఎస్ ఆదేశాల మేరకు ఈ ఏడాది జులై మాసంలో సైనిక్ స్కూల్ అథారిటీకి అథారిటీకి దరఖాస్తు చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో సైనిక్ స్కూలుకు సంబంధించిన ప్రతినిధుల బృందం సభ్యులు కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ గ్రూప్ కెప్టెన్ రాజ్యలక్ష్మి పృథ్వీరాజ్, నల్లగొండ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎం జె పి గురుకుల విద్యాలయం ఆర్ సి ఓ స్వప్న, నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ల ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న సమయంలో సమర్పించిన పత్రాలను అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి పత్రాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పత్రాల పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలియజేశారు. వీరి వెంట నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల అధ్యాపక బృందం తోపాటు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

### బాల్య వివాహాలు , ఫోక్సో చట్టం ,శిశు విక్రయాల పై అవగాహన సదస్సు....



నాగార్జునసాగర్ మేజర్ న్యూస్ :నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో మంగళవారం నాడు ప్రభుత్వ కళాశాల మరియు హైస్కూల్లో భేటీ బచావో , భేటీ పడావో , నషా ముక్తి భారత్ అభియాన్ , డ్రగ్స్ ఫ్రీ ఇండియా , బాల్య వివాహాలు , ఫోక్సో చట్టం లాంటి విషయాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆడపిల్లలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి , హెల్ప్ లైన్ నెంబర్ 1098 ,100 , 181 పిల్లలందరూ ఈ నెంబర్లు గుర్తించుకోవాలని , శిశు విక్రయాలు అక్రమ దత్తత గురించి వివరించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వెంకయ్యమ్మ , గౌస్య , శశికళ , కళాశాల పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు సుదర్శనమ్మ , శారదా దేవి ,ఉమాదేవి ,రాజేశ్వరి , ప్రియాంక , విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్: డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంగన్ వాడి సూపర్ వైజర్ రమాదేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధుల సంక్షేమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులు,వయోవృద్ధుల పోషణ సంక్షేమచట్టం ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని,ఈ విషయంలో పిల్లలను అడిగే హక్కు తల్లిదండ్రులకు ఉందని, తల్లిదండ్రులు తమను తాము పోషించుకోలేని స్థితిలో ఉన్నప్పుడు చట్టమే వారికి అయ్యే ఖర్చులు పిల్లలనుండి ఇప్పిస్తుందని తెలిపారు. డ్రగ్స్,గంజాయి, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామి కావాలని కోరారు.ప్రతి ఒక్కరి చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సోనేర్, సిహెచ్ఓ పద్మ, పీహెచ్ఎన్ డాక్టర్ శ్రీనివాస్,యునాని డాక్టర్ విజయ్, ఏఎన్ఎం అలివేలు మంగ, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దివిస్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచిత ఆరోగ్య శిబిరం




చిట్యాల– మేజర్ న్యూస్ :చిట్యాల మండలంలోని ఏపూరు, పేరెపెల్లి గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం దివిస్ లేబరేటరీ కంపెనీ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 170 మంది విద్యార్థినీ ,విద్యార్థులకు డాక్టర్ జయంత్ కుమార్, డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ యాజమాన్యం గతంలో అదనపు తరగతి గదులను సైన్స్ ల్యాబ్ కు పరిశోధనా పరికరాలను అందజేశారు . ప్రతి సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం కూడా విద్యార్థులకు అవసరమైన నోటుబుక్కులు బ్యాగులను విద్యార్థుల ఆరోగ్య కోసం ఉచిత హెల్త్ క్యాంపు లను నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పాండు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ,దివిస్ ప్రతినిధులు సాయి కృష్ణ ,జివెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

### విద్యార్థులు మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండాలి - ట్రైనీ ఆర్ డీ ఓ రవితేజ




చివ్వేంల, మేజర్ న్యూస్ :విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ట్రైనీ ఆర్ డీ ఓ రవితేజ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం చివ్వేంల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ట్రైనీ ఆర్ డీ ఓ రవితేజ ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో నిషా ముక్త్ భారత్ దివస్ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కళా రాణీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, అక్రమ రవాణాను నిరోధించాల్సిన బాధ్యత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను సమాజం లోని ప్రజలకు తెలియచేసి ఆరోగ్య భారత్ కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల యంపిడీఓ సంతోష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవాని, డిప్యూటీ తహసీల్దార్ జ్యోతిర్మయి, ఆర్ ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



మునగాల,మేజర్ న్యూస్: విద్యార్థులకు న్యాయమైన భోజనాన్ని అందించాలని తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు వంటలు సూచిగా శుభ్రంగా వండి విద్యార్థులకు వడ్డించాలని సిబ్బందికి సూచించారు, వంట గదిలో ఉన్న వంట సామాగ్రిని పరిశీలించారు,విద్యార్థులతో వంటలు ఏ విధంగా వండుతున్నారో అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో పాటే కూర్చొని మధ్యాహ్నం భోజనం చేశారు,

## మాదక ద్రవ్యాల గురించి అవగాహన సదస్సు. సిడిపిఓ సక్కుబాయి.

చింతపల్లి మేజర్ న్యూస్. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చింతపల్లి సిడిపిఓ .సక్కుబాయి అన్నారు. ఈరోజు మంగళవారం ఏజేఆర్ జూనియర్ కాలేజీ చింతపల్లిలో విద్యార్థులకు నషా ముక్త్ భారత్ కుశాల్ భారత స్కీం లో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాదకద్రవ్యాల నిర్మూలన గురించి అవగాహన సదస్సు కల్పించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ రామస్వామి అంగన్వాడి సూపర్వైజర్స్ , అంజమ్మ, వైష్ణవి, ప్రసన్న, లక్ష్మి, కాలేజీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రేపు నుండి 4 రోజుల పాటు సిపిఐ బస్సు జాత - భారత గడ్డపై సిపిఐ కు వందేళ్ళు



భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ : 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ భారీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి నేటి నుండి యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాల్లో సిపిఐ రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర ప్రచారం చేయనుందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి తెలిపారు మంగళవారం భువనగిరిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో లిజిల్లా పార్టీ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ తో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర బాగాన నిలబడి పోరాటం చేసిందని మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొని రాష్ట్ర%శీ% సాధించేవరకు పోరాటం చేసిందని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని, 4వేల కమ్యూనిస్టుల బలిదానం తో 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర అని గుర్తు చేశారు. ఈ దేశంలో కార్మికుల,విద్యార్థుల, రైతుల, మహిళల, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాటాలు చేస్తున్నదని అయన అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగు సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపు బహిరంగను జయప్రదం చేయడానికి రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో బాసర నుండి ప్రారంభమైన బస్సు జాత నేటి నుండి జిల్లాలోని నారాయణపురం, చౌటుప్పల్ మండలంలో, 20న బీబీనగర్,భువనగిరి, 21న వలిగొండ మోత్కూరు గుండాల ఆత్మకూర్ మోటకొండూర్ యాదగిరిగుట్టలో 22న రాజపేట మరియు ఆలేరులో బస్సు యాత్ర ప్రచారం చేయనుందని ఈ బస్సు జాతకు జిల్లాలోని పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని డప్పులు మరియు కళాకారులతో ఘన స్వాగతం పలకాలని దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు

## అంతరాలు లేని విద్యుత్ సరఫరా లక్ష్యం : ఏ ఈ మహేంద్రనాథ్



నాగారం మేజర్ న్యూస్ : రైతులకు,విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన సేవలు అందించడం ముఖ్యమని నాగారం మండల విద్యుత్ శాఖ ఏ ఈ మహేంద్రనాథ్ అన్నారు.ప్రజా బాటలో భాగంగా మంగళవారం డి.కొత్తపల్లి గ్రామంలో ముఖ్య కూడళ్ళ వెంట విద్యుత్ స్తంభాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు మరియు విద్యుత్ కనెక్షన్లు సరిగా లేనిచోట మరమ్మత్తుల నిర్వహించి రైతులకు మరియు వినియోగదారులకు అవగాహన కల్పించి విద్యుత్ సరఫరా లో ఏమైనా అంతరాయాలు ఉంటే మాకు తెలిపితే వెంటనే పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్ మెన్స్ రమేష్,వీరబద్రం,ఆనంద్ రావు అసిస్టెంట్ లైన్మెన్ శ్రీను రైతులు వీరయ్య,సతీష్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య రంగంలోని సమస్యలు పరిష్కరించాలి : పిడిఎస్ యు మాజీ ఉపాధ్యక్షులు గంట నాగయ్య




తిరుమలగిరి మేజర్ న్యూస్: రాష్ట్రంలో విద్యారంగాన్ని పటిష్టం చేయకుండా విద్యార్థుల పట్ల వ్యతిరేకత భావంతో విద్యా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమించాలని పిడిఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట నాగయ్య డిమాండ్ చేశారు. సూర్యాపేట డివిజన్ 24వ మహాసభ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జార్జిరెడ్డి, జంపాల, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్ లాంటి ఎందరో అమరవీరులు అందించిన స్ఫూర్తితో గత 50 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న విద్యార్థి సంఘం పిడిఎస్ యు అని కొనియాడారు. రాష్ట్రంలో విద్యారంగం పట్ల నిర్లక్ష్య భావంతో పరిపాలన కొనసాగిస్తూ, ఈ ప్రభుత్వం ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేముందు విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయకరణ పెంచి పోషిస్తూ విద్యార్థుల మెదళ్లను మతోన్మాదం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ రాష్ట్ర నాయకులు బొడ్డు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, జిల్లా కార్యదర్శి దేసోజు మధు, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి,లెనిన్, భార్గవ్, పవన్, ఆమనీ, చరణ్, సిద్దు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 న చేనేత మహా ధర్నాను చేయండి

### చేనేత కార్మిక సంఘం నాయకులు వంగరి బ్రహ్మం



తిరుమలగిరి మేజర్ న్యూస్:- చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రుణమాఫీ చేయాలని,జియో టాగ్ కలిగిన చేనేత కార్మికులకు ఏలాంటి ఆంక్షలు లేకుండా నేతన్న భరోసా పథకం అమలు చేయాలని,చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు జరపాలని,నేతన్న కు చేయూత త్రిఫ్ట పథకం ద్వారా కార్మికులకు రావాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలని,నేతన్న భీమా దరఖాస్తు చేసుకున్న నెల రోజులలో కార్మికుని కుటుంబానికి అందజేయాలని ,ఇంకా అనేక చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శాఖ మంత్రి, కమిషనర్ కు విన్నవించినా ఫలితం లేకపోవడం తో సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ నవంబర్ 20 తేదిన హైదరాబాద్ నాంపల్లి లోని రాష్ట్ర చేనేత కమిషనర్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నాకు పిలుపునిచ్చింది. తిరుమలగిరి మండలం నుండి చేనేత కార్మికులు పెద్ద ఎత్తున మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం నాయకులు వంగరి బ్రహ్మం పిలుపునిచ్చారు.మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రము లోని చేనేత సహకార సంఘం ఆవరణలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి మహా ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో దుస్స రామ్మూర్తి,మద్దూరి శంకరయ్య, వంగరి సూర్యనారాయణ,వంగరి సోమయ్య,అమృతం రాజు, మద్దూరి కృష్ణమూర్తి, రాపోలు కొండయ్య, అక్కల ఉప్పలయ్య,వంగరి పెద్ద సోమయ్య, వంగరి సోమకృష్ణ, వీరబత్తిని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందవ వార్షికోత్సవాలకు విస్తృతంగా ప్రచారం




నేరేడుచర్ల మేజర్ న్యూస్ : సిపిఐ పార్టీ వందవ వార్షికోత్సవాలకు మరియు ఈనెల రానున్న ప్రచార జాతకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో వివిధ రూపాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు.

మంగళవారం నాడు వాల్ రేటింగ్ రాస్తున్న పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... కరపత్రాల ద్వారా వాల్ రేగుల ద్వారా కళారూపాల ద్వారా ప్రతి గ్రామంలోనూ సిపిఐ 100 వార్షికోత్సవ సభ యొక్క ఉద్దేశాన్ని లక్ష్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, మారుమూల గ్రామాలకు, గిరిజన తండాల్లోడు పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేయాలని సిపి పార్టీ నాయకులు చేసిన త్యాగాలను ఈ తరం యువతకు పార్టీ ప్రజాసంఘాలలో వాళ్లు సభ్యులుగా చేర్చుకొని పార్టీ బలోపేతానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

2014 సంవత్సరంలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు తప్పుడు ప్రచారం చేసిందని ముఖ్యంగా కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని లీటర్ పెట్రోల్ డీజిల్ 50 రూపాయలకే అందిస్తామని ఇలాంటి ప్రజాకర్షణ నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేవీ అమలు చేయకుండా దేశంలో ప్రజల మధ్య మతవిద్వేషాలు భావోద్వేగాల రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని ఆరు దశాబ్దాలుగా ప్రజల కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ముఖ్యంగా ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణ రంగ పరిశ్రమలు సైతం ప్రైవేటీకరణ చేసేందుకు నడుంబిగించారని దేశ సంపదను అంబానీ ఆదాని కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని రైతులను కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారని వీటి రద్దు కొరకు సిపిఐ పోరాడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రావుల సత్యం %ూ% లక్ష్మి, చిలకరాజు శ్రీను కొమ్రరాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ ఎస్కే హజరత్ ఉన్నారు

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

పెన్ పహాడ్, మేజర్ న్యూస్ : విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గూడెపుకుంట తండా లో జరిగినది, గూడెపుకుంట తండా కు చెందిన గుగులోతు రాజు తండ్రి దేవల మంగళవారం పశువులను మేత కొరకు వదిలిపెట్టినారు. పొలములో ఉన్న వరం కు మేతమేస్తూ చుట్టు ఎటువంటి రక్షణ లేని విద్యుత్తు నియంత్రణ ఎర్త్ వైర్లకు పశువు తగలడంతో విద్యుత్ షాక్ తలిగి అక్కడికక్కడే మృతి చెందినది రైతు గుగులోతు రాజు బోరున విలిపిస్తూ అరక దున్నే ఎద్దు మృతి చెందడంతో సుమారుగా 40, 000 నష్టం వాటిలిందని రైతు వివరించినారు. విద్యుత్ నియంత్రికరణ కేంద్రానికి చుట్టూ ఎటువంటి రక్షణ లేకపోవడం వలన విద్యుత్తు నియంత్రికరణ ఎర్త్ వైర్లకు ఎద్దు తగిలి మృతి చెందిందని రైతు ఆవేదనతో వెలిబుచ్చినారు. విద్యుత్ అధికారులు రైతుకు జరిగిన నష్టాన్ని, ప్రభుత్వాధికారులు న్యాయం చేయాలని రైతు ప్రభుత్వ అధికారులను వేడుకున్నారు.



## జీన్నింగ్ మిల్లుల సమ్మె విరమణతో నేటి నుండి సీసీఐ పత్తి కొనుగోలు పునఃప్రారంభం

### చండూరు మార్కెట్ కార్యదర్శి కత్తుల రవి

మునుగోడు,మేజర్ న్యూస్:జీన్నింగ్ మిల్లుల సమ్మె విరమణతో బుధవారం నుండి భారత పత్తి సంస్థ(సీసీఐ) పత్తి కొనుగోలు కొనసాగుతాయని చండూర్ మార్కెట్ కార్యదర్శి కత్తుల రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జీన్నింగ్ మిల్లుల యాజమాన్య సమ్మె అధికారికంగా ముగిసిందన్నారు. రైతు సోదరులు గమనించి తమ పత్తిని నిర్ణీత నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా మార్కెట్‌లకు తీసుకురావాలని, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని ఆయన సూచించారు.

# తెరపైకి రాజుపేటతండా లొల్లి...!

▶▶ గ్రామపంచాయతీ నిర్మాణ పనుల అడ్డగింత...!

▶▶ స్మశాన వాటిక లేనిదే జిపి బిల్డింగ్ ఎందుకు...?



మర్రిగూడ ,మేజర్ న్యూస్: మండలంలోని నూతనంగా ఏర్పడిన రాజుపేటతండా గ్రామపంచాయతీ లొల్లి మళ్లీ తెరపైకి వచ్చింది. నాలుగు సంవత్సరాల క్రితం స్మశాన వాటిక కోసం ఈ ప్రత్యేక గ్రామపంచాయతీ ప్రజలు ఎన్నో పోరాటాలు రాస్తారోకోలు సైతం చేసి అప్పటి జిల్లా కలెక్టర్ నీ ఇక్కడికి రప్పించి స్మశాన వాటిక గురించి వినతులు సైతం అందించిన పరిస్థితి. కొన్ని రాజకీయ కారణాల వల్ల అది ముందుకు సాగలేదు. ఎంతలా అంటే అప్పుడు ఇదే గ్రామపంచాయతీ పరిధిలో చనిపోయిన ఒక పోలీసు అధికారి దహన సంస్కారాలను మర్రిగూడ గ్రామపంచాయతీలో నిర్వహించిన అప్పటి ప్రభుత్వం గ్రామపంచాయతీ స్మశాన వాటిక కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీకి భూమి పూజ కార్యక్రమాన్ని ఎంపీడీవో మునయ్య, పంచాయతీ రాజ్ ఏఈ ఆధ్వర్యంలో నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. అక్కడ శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అదే నూతన గ్రామ పంచాయతీకి చెందిన కొందరు పనులను అడ్డుకున్నారు. స్మశాన వాటిక లేనిదే నూతన గ్రామపంచాయతీ ఎవరి కోసమని వారికి వారే చెప్పుకొస్తున్న పరిస్థితి. స్మశాన వాటిక కట్టిన తర్వాతనే గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మించాలని పనులను అడ్డుకున్నారు. దీంతో రాజుపేటతండా మళ్ళీ తెరపైకి వచ్చింది. ప్రభుత్వాధికారి చరవాణి ద్వారా అడ్డుకుంటున్న వ్యక్తులతో మాట్లాడారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ సాంక్షన్ అయిన తర్వాత నిర్మాణ పనుల్లో జాప్యం జరిగితే మళ్లీ క్యాన్సల్ అయ్యే అవకాశం ఉంటుందని వారికి చెప్పిన వినిపించుకోకుండా జెసిబి పనులను అడ్డుకున్నారు.

# మునుగోడు పీఏసిఎస్‌కు ISOగుర్తింపు సహకార రంగానికి గర్వకారణం

▶▶ ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

▶▶ సహకార రంగంలో తీసుకున్న ప్రతి నిర్ణయం రైతుల అభ్యున్నతికే అంకితం


▶▶ రైతులకు పారదర్శకంగా, నాణ్యతతో సేవలు అందించాలనే మా సంకల్పం

మునుగోడు,మేజర్ న్యూస్:నల్లగొండ జిల్లాలో తొలి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్‌ను సాధించడం ద్వారా మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసిఎస్) సహకార రంగానికి గర్వకారణమని,దీంతో కొత్త మైలురాయిని సృష్టించిందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారంమునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో ఐఎస్ఓ సర్టిఫికేషన్ అందుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రామాణికంగా, పారదర్శకంగా, నాణ్యతతో సేవలు అందించాలనే మా సంకల్పం అన్నారు. మునుగోడు పీఏసిఎస్ లో ప్రతి సేవను వ్యవస్థాత్మకంగా అమలు చేయడానికి మా పాలక వర్గం,కార్యాలయ సిబ్బంది బృందం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ గుర్తింపు మా సిబ్బంది, పాలక వర్గం నిబద్ధతకు ప్రతిఫలంగా లభించిందన్నారు.ఎచ్.వై.ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ బృందం ఇటీవల పీఏసిఎస్ ను సందర్శించి ప్రతి విభాగాన్ని సమగ్రంగా పరిశీలించిందన్నారు.నిర్వహణలో ఉన్న పారదర్శకత, శాస్త్రీయ విధానం, ఆధునికతకు వారు ప్రత్యేకంగా మెచ్చుకున్నారని చెప్పారు.రైతులకు అవసరమైన




యూరియా సహా అన్ని వ్యవసాయ ఇన్పుట్లను సమయానికి అందించడం, రుణాల మంజూరు వసూళ్లలో పూర్తిస్థాయి పారదర్శకత పాటించడం, వరి సేకరణలో సమర్థత చూపడం ఇవన్నీ మా పీఏసిఎస్ ను ప్రత్యేకంగా నిలబెట్టాయనీ తెలిపారు.అదేవిధంగా రైతుల కోసం మునుగోడు పీఏసిఎస్ ను రాష్ట్రంలోనే ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం అన్నారు. ఐఎస్ఓ గుర్తింపు మా సేవలకు వచ్చిన ప్రజా స్వీకారం అని . భవిష్యత్తులో మరిన్ని వినూత్న సేవలు అందిస్తాం అని ఆయన స్పష్టం చేశారు.

# కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులుగా కుండె వెంకటేష్ కురుమ



మునుగోడు,మేజర్ న్యూస్:కురుమ యువ చైతన్య సమితి(కేవైసీఎస్) రాష్ట్ర అధ్యక్షులుగా మునుగోడు నియోజక వర్గం ఘట్టుప్పల్ గ్రామానికి చెందిన కుండె వెంకటేష్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఉప్పల్ లోని పోచమ్మ దేవాలయంలో అన్ని జిల్లాల నాయకులతో కలిసి కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి రెండు ఏళ్ళకొకసారి జరిగే కార్యవర్గాన్ని ఈసారి కూడా పెద్దల సమక్షంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా గొరిగె నర్సింహా కురుమ, గౌరవ సలహాదారులుగా కొడే పోచయ్య కురుమ,గౌరవ న్యాయ సలహా దారులుగా నోముల ప్రసన్న కుమార్ కురుమ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించి, వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన కార్యవర్గంలో కేవైసీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొల్లు రమేష్ కురుమ,కొత్తూరి చంద్రమౌళి కురుమ,మీస సత్యనారాయణ కురుమ, ఎల్లమ్మల కృష్ణ రాజు కురుమ, ప్రధాన కార్యదర్శులుగా గౌడ రాజ్ కుమార్ కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కానుగంటి వెంకటేష్ కురుమ, కోశాధికారిగా రావుల ఐలయ్య కురుమ, మందుల సైదులు కురుమ, రాష్ట్ర కార్యదర్శిలుగా బండ శ్రీకాంత్ కురుమ, ప్రచార కార్యదర్శిగా కోడూరి అశోక్ కురుమ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండారు శంకర్ కురుమలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కుండే వెంకటేష్ కురుమ మాట్లాడుతూ కురుమ యువ చైతన్య సమితి బలోపేతం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. కేవైసీఎస్ భవిష్యత్తులో కులం కోసం పని చేస్తుందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తప్పకుండ కేవైసీఎస్ నిలబడుతుందన్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : తహసిల్దార్ శ్రీనివాసులు



మర్రిగూడ ,మేజర్ న్యూస్: విద్యార్థి దశనుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తహసిల్దార్ జక్కర్ధి శ్రీనివాసులు అన్నారు. కుదభక్షపల్లి గ్రామంలో బెతెల్ సంస్థ ఆధ్వర్యంలో ఆఫ్టర్ స్కూల్ చిల్డ్రన్స్ డే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తు కోసం నిరంతరం సాధన చేయాలన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేయగా, బెతెల్ సమస్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లను కూడా పంపిణీ చేశారు. అనంతరం కేకును కట్ చేశారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల బారిన పడొద్దని ఒక మంచి పాటను ఆలపించారు.ఈ కార్యక్రమంలో బూడిద కృష్ణ, గిరీష్, టీచర్లు జ్యోతి, పుష్పలత, రాణి, విద్యార్థులు, విద్యార్థినులు, గ్రామస్తులు పాల్గొని చిల్డ్రన్స్ డే వేడుకలను మరింత ప్రభావవంతంగా నిర్వహించారు.

## షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలి : దోమల వెంకన్న



మర్రిగూడ, మేజర్ న్యూస్: ఏలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు ఎకరాకు 7 క్వింటాలే పత్తి అమ్ముకోవాలనే నిబంధనలు తీసివేయాలన్నారు. రైతుకు పత్తిని అమ్ముకునే వేసులుబాటును కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుప్పాల యాదయ్య, అంజయ్య, శ్రీరాములు,దేవరకొండ సత్తయ్య, విజయరాజు,చిన్న,మల్లేష్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నిరుపేదలకు భూ పంపిణీ చేసింది : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### ఎర్ర సముద్రంలా కమ్యూనిస్టు దళాలు....!



మర్రిగూడ ,మేజర్ న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాల కాలంలో భూమిలేని నిరుపేదల కోసం 10 లక్షల ఎకరాలు భూ పంపిణీ చేసినట్లు శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలు ప్రచార జాత బస్సు యాత్ర సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా కమ్యూనిస్టు దళాలు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యానికి బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. దీంతో మండలంలోని ప్రధాన రోడ్లు ఎర్ర సముద్రాన్ని తలపించింది. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ అని ఆయన కోనియాడారు. కార్మిక ,విద్యార్థి ,రైతు ,మహిళా వ్యవసాయ కార్మిక ,యువజన సంఘాలను ఏకం చేసి ఎన్నో పోరాటాలు సిపిఐ పార్టీ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. నరహంతగా నిజాం ప్రభుత్వాన్ని మా నిజాం ప్రభు జన్మజన్మల బూజు అనే నినాదాలు తెర లేపింది సిపిఐ పార్టీ అని తెలిపారు. భూస్వాముల పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడ్డది సిపిఐ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బాల నరసింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, ఎరుకల నిరంజన్, జక్కల అంజయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల నిర్వాహకులకు రక్షణ కల్పించాలి : ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి





జీడిమెట్ల మేజర్ న్యూస్ : సేవే పరమావధిగా నిర్వహిస్తున్న పాఠశాలలకు రక్షణ కరువైందని, ప్రైవేటు పాఠశాలల నిర్వహకులపై బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వారి నుంచి పాఠశాలల నిర్వవాహకులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని విఐపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వరంగల్ జిల్లాలో పిడిఎస్యూ నాయకులు పాఠశాల యాజమాన్యంపై భౌతిక దాడులకు దిగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తరుచుగా జరుగుతూనే ఉన్నాయని ఆందేళన వ్యక్తం చేశారు. కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, జేఏసీలు, రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలు అంటూ ఇలా నిత్యం ప్రతి పాఠశాల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు బడ్జెట్ పాఠశాలలు విద్యాబుద్దులు నేర్పిస్తున్నాయని గుర్తు చేశారు. ట్రస్మా రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలల నిర్వహణ కోసం సంఘం తగిన సలహాలు సూచనలను అందిస్తుందని తెలిపారు. ఇఎస్ఐ, పిఎఫ్, ప్రొఫెషనల్ టాక్స్ తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా అంశాలపై రాష్ట్ర కమిటి ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాంచందర్, సత్యారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబులతో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటి తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, కె.ఆంజనేయులు, కె.శ్రీనివాస్‌లు, ఎస్.సోమశేఖర్, ధనలక్ష్మి, ఎస్.అశోక్‌రెడ్డి, మథ్యూ జోసఫ్, తాజోద్దీన్, స్వరూప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిర్రు ఆంజనేయులు, కార్యనిర్వహక కార్యదర్శులుగా సిహెచ్ నర్సింహులు, ఎస్.ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా వీరన్న, జి.మన్‌మోహన్‌రావు, ఎం.సాయిగణేష్, జి.విజయ్ భాస్కర్‌రెడ్డి, టి.లిథియా, సి.శ్రీనివాస్ రెడ్డి, కెవిఎన్ రెడ్డి, ఈ.దశరథ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులుగా సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎస్.చంద్రశేఖర్, ఆనంద్, మల్లిఖార్జున్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనాథ్‌రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఊపిరి ఆగకూడదంటే.. సిగరెట్లు ఆపాలి

- రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు
- ఎప్పుడో పొగతాగినా, 60 ఏళ్ల తర్వాతే సీఓపీడీ
- కామినేని ఆస్పత్రిలో నిర్ధారణకు ప్రత్యేక ప్యాకేజి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) అనేది ఎక్కువ కాలం పాటు పొగ తాగడం, లేదా పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో వచ్చే తీవ్ర సమస్య. దీన్ని పూర్తిగా నయం చేయడం దాదాపు సాధ్యం కాదు. మధుమేహం, రక్తపోటు లాంటివి మన చేతుల్లో లేని, మనం నియంత్రించలేని వ్యాధులు. అదే సీఓపీడీ అయితే మనం సిగరెట్లు కాల్చకుండా ఉంటే చాలు.. మన దరి చేరదు. కాలుష్యం బారిన పడకుండా, పొగ తాగకుండా ఉంటే చాలావరకు పెద్దవయసులో ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు. అంటే మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది. దురలవాట్లకు దూరంగా ఉంటే ఇలాంటి సమస్యలు మీ దరిచేరకుండా ఉంటాయి. అందువల్ల ఊపిరి ఆగిపోకుండా ఉండాలంటే సిగరెట్లు కాల్చడం ఆపాల్సిందే" అని రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు తెలిపారు. అంతర్జాతీయ సీఓపీడీ డే సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఓపీడీని వీలైనంత ముందుగా గుర్తిస్తే అప్పటివరకు ఊపిరితిత్తులకు అయిన నష్టాన్ని కొంతవరకైనా తగ్గించే అవకాశం ఉంటుంది. సాధారణంగా 60 ఏళ్ల తర్వాతే ఈ వ్యాధి లక్షణాలు బయటపడతాయి. అప్పుడు ఊపిరి అందడం కొంత తగ్గుతూ ఉంటుంది. ఎప్పుడో 20లలో చేసిన తప్పులకు 60లలో పడే శిక్ష ఇది. దీన్ని గుర్తించడానికి ఉన్న ఏకైక పరీక్ష.. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (పీఎఫ్టీ). సాధారణంగా దీనికి రూ.3వేల వరకు ఖర్చవుతుంది. అయితే, సీఓపీడీ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ వారు ఈ నెల 22వ తేదీ వరకు రూ.400కే ఈ పరీక్షను, పల్మనాలజిస్టు కన్సల్టేన్సీని అందిస్తున్నారు. పొగతాగే అలవాటు ఉన్నవారు, ఇప్పటికే ఇబ్బంది పడుతున్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకొండి." సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, "రోజుకు 10 సిగరెట్ల చొప్పున 20 ఏళ్లు కాల్చినా, లేదా 20 సిగరెట్ల చొప్పున పదేళ్లు కాల్చినా సీఓపీడీ వచ్చే అవకాశం ఉంటుంది. ఇది సాధారణంగా 60 ఏళ్లు దాటిన తర్వాతే బయటపడే సమస్య. ఎప్పుడో సిగరెట్లు కాల్చి తర్వాత మానేశాం అనుకున్నా కూడా అప్పటికే ఈ నష్టం జరిగి ఉండొచ్చు. దాని లక్షణాలు మాత్రం 60 ఏళ్ల తర్వాత క్రమంగా మన రోగనిరోధక శక్తి తగ్గినప్పుడు బయటపడతాయి. సిగరెట్లు కాల్చడమే కాక.. పొయ్యి పొగ ఎక్కువగా పీలుస్తున్నా, తీవ్రమైన వాయుకాలుష్యానికి గురైనా కూడా ఈ ఇబ్బంది వచ్చే అవకాశం ఉంటుంది. అలాగని సిగరెట్లు కాల్చేవారందరికీ ఇది వస్తుందని చెప్పలేం. కేవలం 20% మందిలో మాత్రమే ఇది కనపడుతోంది. ఈ వ్యాధి ఉన్నవారు తప్పనిసరిగా న్యుమోనియా టీకా, ఇన్ఫ్లుయెంజా టీకాలు వేయించుకోవడం మంచిది. సీఓపీడీ వల్ల ఊపిరితిత్తుల్లోని శ్వాసనాళాలు బాగా సన్నబడిపోతాయి. అందువల్ల ఊపిరి అందడం కష్టమవుతుంది. ఆస్థమా ఉన్నవారికైతే దాన్ని పూర్తిగా నయం చేయగలం. కానీ సీఓపీడీని మాత్రం పూర్తిగా నయం చేయడం అసాధ్యం. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ అనే పరీక్ష ద్వారానే దీన్ని గుర్తించగలం. అందువల్ల పొగతాగే అలవాటు ఉన్నా, పొగ వచ్చే పొయ్యిలను ఎక్కువ కాలం ఉపయోగించినా, తరచుగా వాయుకాలుష్యానికి గురవుతున్నా ఈ పరీక్ష చేయించుకోవడం మంచిది. ఊపిరితిత్తులు మరింత పాడవ్వకముందే వాటిని కాపాడుకోవాలి" అని చెప్పారు. కార్యక్రమంలో ఇంకా డాక్టర్ సుధీర్ బాబు పడ్గల్, ప్రిన్సిపాల్ కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సెంటర్, డాక్టర్ అంజయ్య కనుపోలి, మెడికల్ సూపరింటెండెంట్, సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శుభకర్ కంది, డాక్టర్ రవీంద్రనాథ్, కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ డి.ఎస్. సౌజన్య మరియు డాక్టర్ భరత్ జానపాటి తదితరులు పాల్గొని మాట్లాడారు.




## క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

**సాయిబాబు చౌదరి**





నిజాంపేట్ మేజర్ న్యూస్ : క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మందలపు సాయిబాబు చౌదరి అన్నారు మంగళవారం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెట్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ సర్దార్ పటేల్ నగర్ సాయిబాబా చౌదరి ఆఫీస్ నందు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్క్రీనింగ్ శిబిరంలో గత రెండు రోజులుగా సుమారు 250 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని ఈ క్యాన్సర్ పరీక్ష భయంతో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్క వ్యక్తి చేయించుకోవాలని నిర్వాహకులు సాయిబాబు చౌదరి తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా ఎక్కువగా క్యాన్సర్ అవగాహన క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ డాక్టర్స్ డా. ప్రవళిక, డా. జ్యోతి, డా. మన్విత, డా. అరవింద్, లక్ష్మణ్, లైన్స్ రేఖ, ప్రతిభ, సత్య, వర్ధిని, నవీన్ కాజా, దత్తు, త్రినాథ్, సురేష్, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రుచికరమైన ఆహారాన్ని అందించాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మంచి రుచికరమైన ఆహారాన్ని అందించి పలువురి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచించారు. మంగళవారం కూకట్ పల్లి అల్విన్ కాలనీ ఫేజ్ 1 చౌరస్తాలో ఈశ్వరి, భాస్కర్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విన్నీ భాయ్ కిచెన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినూత్న రుచులను వినియోగదారులకు అందిస్తూ విన్నీ భాయ్ కిచెన్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర్గుబావి హన్మంత్ రావు, నాయకులు జైహింద్, బాబు గౌడ్, మహేందర్, విఘ్నేష్, శంకర్, శేఖర్, అల్లావుద్దీన్, విద్యా సాగర్, పాస్టర్లు జెర్మియా, క్రిస్టోఫర్, రాంకోటి నాయక్, సుమిత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎం.ఏ.హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్ బ్రాంచ్ నూతన అధ్యక్షులు డా. ఎన్. రవికుమార్‌ను సత్కరించిన డా. కిషన్–డా.రవీందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఐ.ఎం.ఏ.హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నూతన అధ్యక్షులు డా. ఎన్.రవికుమార్‌ను,ఆయన నూతన కార్యవర్గం ప్రతినిధులందరిని ప్రత్యేకంగా డా. కిషన్,డా. రవీందర్‌లు ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు డా. బాలరాజు,కార్యదర్శి డా. బద్రీనాథ్‌లుకూడ ప్రత్యేకంగా నూతన కార్యవర్గంకు శుభకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నిడమనూరు, మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి సహకారంతో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయ చైర్మన్ అంకతి సత్యం స్థానిక నాయకులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పేద ప్రజలకు సత్వర న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మహమ్మద్ జానీ పాషా, శిరిశాల యాదగిరి, చర్క శ్రీను, అల్లం పల్లి కృష్ణ, కోట్ల సైదయ్య, మెరుగు‌శ్రీను, కంచి పాపయ్య, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. చెక్కులు పొందిన లబ్ధిదారులలో నల్లగంతుల నాగమ్మ, వేంపటి కోటయ్య, గోడ్డేటి శేఖర్, జవాజి నాగమ్మ తదితరులున్నారు.

# పాత గుట్ట రోడ్డు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఈనెల 20 గురువారం రోజున పాత గుట్ట చౌరస్తా వద్ద టిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో ధర్నా - బి ఆర్ ఎస్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్**



యాదగిరిగుట్ట మేజర్ న్యూస్ : పాత గుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు స్థలాలు కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం తక్షణమే తగిన విధంగా ఆదుకోవాలని లేకపోతే బి ఆర్ ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని ఆ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి హెచ్చరించారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బి.ఆర్.ఎస్ కార్యాలయంలో ఆయన పాతగుట్ట రోడ్డు బాధితులు బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాతగుట్ట రోడ్డు విస్తరణకు గాను రోడ్డుకు ఇరువైపులా 20 ఫీట్ల చొప్పున 40 ఫీట్ల మేరకు విస్తరణ చేయాలని ప్రతిపాదన చేశారని అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపులా 25 ఫీట్ల చొప్పున మొత్తం 50 ఫీట్ల మేరకు విస్తరణ చేయాలని నిర్ణయించడంతో షాపులు ఇండ్లు అనేకమంది కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు ఇండ్లు స్థలాలు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం తగిన విధంగా ఆదుకోవాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఇల్లు కోల్పోయిన వీరికి ఇల్లు స్థలాలు కోల్పోయిన వీరికి స్థలాలు, దుకాణాలు కోల్పోయిన వీరికి దుకాణాలు ఇచ్చారని గుర్తు చేశారు. అదే రకంగా పాత గుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వీరికి ఇండ్లు, దుకాణాలు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారంతో పాటు వీటన్నింటిని ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలని అన్నారు. లేకపోతే పాత గుట్ట రోడ్డు బాధితుల తరఫున తాము పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. పాతగుట్ట రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకూ తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. పాత గుట్ట రోడ్డు బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీ గురువారం రోజున పాత గుట్ట చౌరస్తా వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పాత గుట్ట రోడ్డు బాధితులతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఈ ధర్నా రాస్తారోకోకు పాతగుట్ట బాధితులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు పాత గుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు, స్థలాలు, దుకాణాలు కోల్పోతున్న బాధితులు కూడా పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. తమకు న్యాయం జరిగేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేసేందుకు ముందుకు వచ్చినందుకు టిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరితో పాటు ఆ పార్టీ పట్టణ కార్యదర్శులు ఆరే శ్రీధర్ గౌడ్, దేవ పూజ అశోక్, సీనియర్ నాయకులు పెరబోయిన సత్యనారాయణ, దండ బోయిన వీరేష్ యాదవ్, బబ్బురి వెంకటేష్ గౌడ్, కంసాని స్వామి వాసం రమేష్, గాదపాక క్రాంతి, బుడుగే సత్తయ్య గౌడ్, పాతగుట్ట రోడ్డు బాధితులు కంసాని రేవతి, కంసాని లక్ష్మి, కంసాని కాళీ, కంసాని శేఖర్, కంసాని అరవింద్, కంసాని మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలన కోసం పాటుపడాలి :ఎంఈవో ఎలికట్టే గురువరావు

చౌటుప్పల్, మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరూ బాల్యవివాహల నిర్మూలన కోసం పాటుపడాలని మండల విద్యాధికారి ఎలికట్టే గురువరావు అన్నారు.

మంగళవారం పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నే శివకుమార్ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి హాజరై మాట్లాడుతూ.. పిల్లలు అత్యవసర సమయంలో 1098,100 కి ఫోన్ సంప్రదించాలని ఆమె కోరారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారం అరికట్టాలని వారి హక్కులను కాపాడాలని తెలిపారు. బాల్యవివాహాలు బాల కార్మికుల అక్రమ రవాణా ఫోక్సో చట్టం పైన అవగాహన కల్పించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ చిల్డ్రన్ బాల్య వివాహ నిర్మూలన కోసం 100 కార్యక్రమం గురించి స్కోప్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వివరించారు.



కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ శివరాజ్, స్కోప్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి సోమనర్సయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి, డి సి పి యు మత్స్యగిరి, స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ నరసింహారాజు, అధ్యాపక బృందం, అంగన్వాడి ఉపాధ్యాయులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాను
## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



చిలుకూరు మండలం నారాయణపురం బి ఆర్ఎస్ కార్యకర్త మేకల భద్రయ్యను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరామర్శించారు భద్రయ్య ఇటీవల అనారోగ్యం కు గురికావడంతో ఆయనను పరామర్శించారు నియోజకవర్గం లో ప్రతి బి ఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అన్ని రంగాల్లో విఫలం అయిందని అన్నారు ఈసారి తప్పనిసరిగా బి ఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ఆయన అన్నారు టిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడద్దని అన్నారు ఈ కార్యక్రమంలో చిలుకూరు ఫ్యాక్స్ చైర్మన్ అలస కాని జనార్ధన్ మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు జానీ మియా నాయకులు తాళ్లూరి శ్రీనివాస్ గంద్ర యాదగిరి పల్లా నరసింహారావు దేశ బోయిన సైదులు ముత్తయ్య లింగస్వామి మోహిన్ పాషా వెంకట్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వాసికి అంతర్జాతీయ గుర్తింపు



పాలకీడు మేజర్ న్యూస్ :హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యా విభాగానికి చెందిన డాక్టర్ రావుల కృష్ణయ్య , పరిశోధక విద్యార్థిని సాక్షి సంయుక్తంగా చేసిన పరిశోధనకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది.

దేశీయ పద్ధతులు, సృజనాత్మక బోధన, కథలు చెప్పడం ద్వారా ఉన్నత విద్యలో సుస్థిరాభివృద్ధిని మెరుగుపర్చడం" అనే శీర్షికతో వీరు రూపొందించిన పరిశోధనా పత్రం, జర్మన్ కమిషన్ ఫర్ యునెస్కో మరియు జర్మన్ రెక్టర్స్ కాన్ఫరెన్స్ సంయుక్తంగా జర్మనీలోని హానోవర్ నగరంలో నవంబర్ 19%-%21 మధ్య నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సులో సమర్పణకు ఎంపికైంది. డాక్టర్ కృష్ణయ్య ఈ సదస్సులో హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. స్వదేశీ జ్ఞాన వ్యవస్థలు, కథా పద్ధతులు, కళా ఆధారిత బోధనా విధానాలు ఉన్నత విద్యలో సుస్థిరాభివృద్ధికి ఎలా తోడ్పడతాయనే అంశాన్ని ఈ అధ్యయనం ప్రతిపాదించడం విశేషం. పరిశోధన నాణ్యతను గుర్తిస్తూ నిర్వాహకులు 600 యూరో గ్రాంట్ మంజూరు చేశారు. ఈ విజయంతో సృజనాత్మక బోధన, సాంస్కృతిక ఆధారిత విద్యా విధానాలు, సస్టైనబిలిటీ అధ్యయనాలకు హైదరాబాద్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ప్రోత్సాహం మరోసారి ప్రతిఫలించింది.

# రైతులకు అందుబాటులో జింక్ ఎరువులు విత్తనాలు: పీఏసీఎస్ సిఈఓ పాలకూరి సుఖేందర్



మునుగోడు,మేజర్ న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల రైతులకు యాసంగి సీజన్ కు సంబంధించి జింక్, వరి విత్తనాలు,ఎరువుల అందుబాటులో ఉన్నాయని మునుగోడు పీఏసీఎస్ సిఈఓ పాలకూరి సుఖేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు పీఏసిఎస్ ద్వారా అందుతున్న విత్తనాలు, ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎంటియు 1010 రకం 25 కేజీల బ్యాగ్ రూ.960, కేఎన్ఎం 118 దొడ్డు రకం 25 కేజీల బ్యాగ్ 960, కేఎన్ఎం 118 సన్న రకం 25 కేజీల బ్యాగ్ 1075, ఆర్ఎన్ఆర్ తెలంగాణ సోన 25 కేజీల బ్యాగ్ 1075, జింక్ 10 కేజీల బ్యాగ్ 500 నాణ్యమైన విత్తనాలు, యూరియా,అడుగు మందులు సహా అన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పీఏసిఎస్ ద్వారా ప్రతి రైతుకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మరిన్ని వివరాలకు మునుగోడు పీఏసిఎస్ లో సంప్రదించాలని కోరారు.

# వైభవంగా మాస కళ్యాణోత్సవం కార్తీకమాస బోజనాలు

**ప్రత్యేక పూజలు చేసిన పాలకూరీ నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు**



మునుగోడు,మేజర్ న్యూస్:మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామక్షేత్ర ఆలయములో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల మాస కళ్యాణోత్సవం ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శిష్య బృందం శ్రీరామోజు మహేష్,అర్చకులు శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్,సతీష్, ముషం ప్రణీత్ లు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ తాజా మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం కార్తికమాసం సందర్భంగా శివశక్తి పీఠం ఆధ్వర్యములో అయ్యప్ప,హనుమాన్,శివ స్వాములకు కార్తీకమాస వనబోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యడవల్లి సురేష్ కుమార్,శ్రీరామోజు వెంకటేశ్వర్లు, తంగెళ్ల బిక్షం, పెరుమాల్ల ప్రమోద్ కుమార్, బక్కతట్ల స్వామి,శివరాం,స్వాములు గ్రామస్థులు పాల్గొన్నారు.

# క్షేత్రపాలకుడికి విశేషముగా ఆకు పూజ....



యాదగిరి కొండ మేజర్ న్యూస్ :యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

యాదాద్రి కొండ పై అనుబంధ 10
శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమం తుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు

# ఈ నెల 29 న జరిగే కార్మిక ప్రదర్శన ను విజయవంతం చేయండి

## ఈ నెల 29,30 తేదీల లో సిఐటియు జిల్లా మహాసభలు



నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ : ఈనెల 29న జరిగే కార్మిక ప్రదర్శనను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం, కార్యదర్శి దండంపల్లి సత్తయ్య లు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈనెల 29 30 తేదీల్లో నల్లగొండ పట్టణ కేంద్రంలో సిఐటియు జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల, ఉద్యోగాల పోరాటాల సారధి సీఐటీయూ జిల్లా 13వ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొంటుందన్నారు.

మంగళవారం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పద్మనగర్ మార్కండేయ దేవాలయ సమీపంలో నిర్వహించారు.ఐక్యత పోరాటం నినాదంతో 1970లో సిఐటియు ఏర్పడిన నాటి నుండి దేశంలో కార్మిక వర్గ హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు.కార్మికుల హక్కులే కాకుండా రైతాంగ, వ్యవసాయ కార్మికులు సామాజిక సంఘాల పోరాటాలకు సిఐటియు అండగా నిలుస్తుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతుందని చెప్పారు.పవర్లూమ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పిఎఫ్,ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గంజి నాగరాజు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్,పట్టణ నాయకులు గంజి రాజేష్, యూనియన్ సీనియర్ నాయకులు పెండెం రాములు, కార్యదర్శి సురపల్లి భద్రయ్య, ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం,పవర్ లూమ్ మహిళా కార్మిక విభాగం అధ్యక్షురాలు మూడ చంద్రకళ, కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, కోశాధికారి ఆంజనేయులు, సావిత్రమ్మ,గంజి చంద్రయ్య, కొండయ్య,ఎస్ కె జానీ,వీరయ్య మేడిపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి నరసన్న సేవలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



యాదగిరి కొండ మేజర్ న్యూస్ :యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక స్వాగతం పలికి ఆలయ ముఖమండపం లో వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదము అందజేశారు.

# స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి



యాదగిరి కొండ మేజర్ న్యూస్ :వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.
ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు, అర్చకులు, వేద ఆశీర్వచనం చేసినారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఆలయ ఈవో వెంకటరావుస్వామి వారి లడ్డు ప్రసాదం,స్వామి వారి ఫోటో అందజేసినారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ : మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సమక్షంలో అధికారులు, ఉద్యోగులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు,అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్



పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, టీజేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, వైద్య శాఖ అధికారి డా.మనోహర్,జిల్లా పలు విభాగాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు రసాయనిక మందులను విడుతలవారీగా తగ్గించాలి..



మేజర్స్ న్యూస్ పీఏ పల్లి మల్లేపల్లి.. రైతులు పండిస్తున్న అన్ని రకాల పంటలకు రసాయనిక ఎరువులను ఒకే దప కాకుండా విడతలవారీగా కొంచెం కొంచెం తగ్గిస్తూ ప్రకృతి పరమైన సేంద్రియ ఎరువులని వరుని కంపోస్టుతో ఎరువులను తయారు చేస్తూ పంటలు పండించాలని కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం కొండమల్లేపల్లి సీనియర్ సైంటిస్టు డాక్టర్ రాజాగౌడు అన్నారు మంగళవారం నాడు విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగిన విద్యార్థుల చేత రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం రావే ప్ విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలపై రైతులు ఈ ప్రాంతంలో పండించే పంటలపై రసాయన ఎరువులకు బదులు సేంద్రీయ ఎరువులను రైతులు వాడినట్లయితే పంట దిగుబడి పెరుగుతుందని ప్రజలకు ఆరోగ్యకరమైన పంటలను అందించవచ్చని విద్యార్థులు సూచించారు. రైతుల పండించే పంటలు వాతావరణం కుతగ్గట్టుగా పంటలు వేసుకోవాలని భూముల్లో మట్టి పరీక్షలు చేయించుకొని ఆయా భూములకు తగ్గట్టుగా సేంద్రీయ ఎరువులను వాడుకోవాలని సూచించారు రైతులు పండించే వివిధ పంటలలో పండు ఈగను నివారించేందుకు పిరవన్ డ్రాప్స్ వాడినట్లయితే అరికట్టవచ్చని దీంతో పంట దిగుబడి పెరుగుతుందని సూచించారు కొబ్బరి చెట్టుతో పలు లాభాలున్న విషయాలను ఓ విద్యార్థి వివరించిన వివరణ రైతులను ఆకట్టుకున్నది రైతుల పండించే పంటలను పురుగుల నుండి కాపాడుకునేందుకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో తగిన సలహాలు సూచనలు తీసుకోవాలి తప్ప రెండు మూడు రకాల మందులను కలిపి పంటలకు వాడరాదని శాస్త్రవేత్తలు సూచించిన సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని శాస్త్రవేత్తలు సూచించారు ఈ కార్యక్రమంలో రావేపు విద్యార్థులు ఉద్యాన అధికారి రవి నాయక్ రిటైర్డ్ ఏవో దేశి లక్ష్మయ్య వ్యవసాయ అధికారి యుగేందర్ మేనేజర్ వెంకటేష్ ఆగ్రానిస్టు ప్రసాదు పతాంజలి మేనేజర్ మధుసూదన్ విశ్వవిద్యాల విద్యార్థులు ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ పొందుతున్న విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సాయం అందజేసిన పోలిశెట్టి అనిల్ కుమార్



భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ :పట్టణంలోని అర్బన్ కాలనీ 16 వ వార్డ్ కు చెందిన బీడీ కార్మికురాలు బొద్దుల రాజేశ్వరి ఇంటికి మాజీ కౌన్సిలర్. జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ వెళ్లి వారి భాధలు విని గత కొన్ని రోజుల క్రితం భర్త బొద్దుల సుధాకర్ చేనేత కార్మికుడు గత రెండు నెలల క్రిందట గుండె పోటు తో ఆకస్మికంగా చనిపోవడం తో ఆర్థికం ఇబ్బంది ఏర్పడింది ఉన్న ఒక కుమారుడు బతుకుతెరువు కోసం బయట దేశంలో పని చేస్తుండు ఆమె ఆర్థికంపరిస్థితి బాగా లేకపోవడంతో పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/-రూపాయలు ఆర్థిక సాయం చేసి ఒక నెలకుస సరిపడే సరుకులను అందజేశారు ఈ కార్యక్రమంలో వస్తువుల అభినేయ బాలు గోపి రమేష్ సతీష్ రవి తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నిర్మూలన పై మున్సిపల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ




భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ : నశ ముక్త్ భారత్ అభియాన్ 5 సంవత్సరాల సంబరాలు నిర్వహించుటలో భాగంగా మంగళవారం భువనగిరి పురపాలక సంఘం కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం అధికారులు సిబ్బంది అందరిచే మాదకద్రవ్యాల నిర్మూలన పై మరియు డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో అందరు క్రియాశీల భాగస్వామ్యులు కావాలని, డ్రగ్స్ రహిత జీవనశైలినిఅనుసరించాలని ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకూడదని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.